ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
జిల్లా వార్తలు
5
శుక్రవారం 19 సెప్టెంబరు 2025



బీచ్ ఫెస్టివల్‌కు.. విదేశీ అతిథులు..!
ప్రకృతి ప్రేమికులకు కను విందు



వినియోగదారుల సంతృప్తి శాతాన్ని పెంచాలి
● విద్యుత్‌శాఖ సీఎండీ పుల్లారెడ్డి
8లో..



రెట్రో రిఫ్లెక్టివ్ జాకెట్ వెనక వైపున అతికించిన క్యూఆర్ కోడ్

మరింత జనరల్‌గా టిక్కెట్ బుకింగ్..!

● రైల్వే సిబ్బంది వీపు భాగాన క్యూఆర్ కోడ్
● స్కాన్ చేసి జనరల్ టిక్కెట్‌లు పొందొచ్చు
● పండగల రద్దీ దృష్ట్యా.. రైల్వే నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాబో యే పండుగల రద్దీ దృష్ట్యా జనరల్ టిక్కెట్ల బుకింగ్ ను రైల్వే మరింత సులభతరం చేసింది. యూటీఎస్ యాప్ ద్వారా సులువుగా టికెట్ పొందేందుకు.. కొంతమంది రైల్వే సి బ్బంది ధరించిన దుస్తుల వీపు భాగాన క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను రైల్వే శాఖ అతి కించింది. దీంతో ప్రయాణికులు రైల్వే స్టేషన్లలో క్యూ ఆర్ కోడ్ ఎక్కడ ఉందా అనేది వెతుక్కో వాల్సిన అవసరం ఉండదు. సిబ్బంది ధరించి న జాకెట్ వెనక భాగాన ఉన్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి, కాగిత రహిత టిక్కెట్‌ని బుకింగ్ చేసుకోవచ్చు. ఎలాంటి హడావుడి లేకుండా రైలులో ప్రయాణించవచ్చు. రద్దీ అధికంగా ఉండే గుంటూరు రైల్వేస్టేషన్‌లో నూ ఈ సదుపాయాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. సిబ్బంది ధరించిన రెట్రో రిఫ్లెక్టివ్ జాకెట్లు వెనుక వైపు న మాత్రమే క్యూఆర్ కోడ్ ముద్రించి ఉం టుంది. యూటీఎస్/రైల్‌వన్ యాప్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, జనరల్ టిక్కెట్లను బుక్ చేసుకునేలా సౌకర్యం కల్పిం చింది. స్టేషన్ కాన్ కోర్స్ ప్రాంతంలో నియ మించబడిన వ్యక్తులు ఈ జాకెట్లను ధరి స్తారు. యూటీఎస్, రైల్‌వన్ యాప్‌ల ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి సిబ్బంది వారికి మార్గ నిర్దేశం చేస్తారు. ఈ ముఖాముఖీ విధానం వల్ల యాప్‌లు వినియోగదారు- స్నేహ పూర్వక లక్షణాల గురించి, ముఖ్యంగా క్యూ ఆర్ కోడ్ ఆధారిత టికెటింగ్ గురించి ప్రయాణికులలో అవగాహన కల్పించడంలో సహాయ పడుతుంది. ఇది టికెట్ కౌంటర్ల వద్ద క్యూలను తగ్గించడానికి, నగదు రహిత, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి సహా యపడుతుంది.

సులభంగా టిక్కెట్ బుకింగ్..

జనరల్ టిక్కెట్ల కొనుగోలు కోసం మొద ట విధించిన దూర పరిమితులను రైల్వే శాఖ ఇప్పుడు సడలించింది. రైలు విని యోగదారులు ఇప్పుడు స్టేషన్ ప్రాంగణం /రైల్వే ట్రాక్ నుంచి 5 మీటర్ల దూరంలో ఉన్న ఏ ప్రదేశం నుంచైనా టిక్కెట్లను కొను గోలు చేయవచ్చు. సరళంగా చెప్పాలంటే, ప్రయాణికుడు తమ ఇంటి నుంచే టిక్కెట్లను (జర్నీ/ప్లాట్‌ఫాం/సీజన్) బుక్ చేసుకోవచ్చు. ప్రయా ణికులు ఆర్-వాలెట్, పేటీఎం, యూపీఐ/ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ విధానాల ద్వారా చెల్లింపు చేయవచ్చు. ఆర్-వాలెట్ ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేసినప్పుడు 3 శాతం బోనస్ కూడా క్రెడిట్ చేయబడుతుంది.

పత్తి రైతుకు దన్ను



● కనీస మద్దతు ధర లభ్యం
● అందుబాటులోకి కపాస్ కిసాన్ యాప్
● దళారులకు అడ్డుకట్ట వేస్తూ సీసీఐ నిర్ణయం
● ఈ ఏడాది క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8,110

(ప్రత్తిపాడు, ఆంధ్రజ్యోతి)
ఆరుగాలం కష్టపడి తెల్లబంగారాన్ని పం డించినా నష్టపోతోన్న రైతన్నకు దన్ను ఇచ్చేలా.. దళారుల దోపిడీని అరికట్టేలా.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. పత్తి రైతులందరూ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) పొందేందుకు వీలుగా 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తీసుకొ చ్చింది. ఈ యాప్‌లో నమోదు చేసుకుని రైతులు తాము పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు నేరుగా విక్రయించేందుకు తొలిసారిగా ఈ యాప్‌ను సీసీఐ అందు బాటులోకి తెచ్చింది. రైతులకు మద్దతు ధర దక్కేలా చేయడమే ఉద్దేశంగా సీసీఐ ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి సీసీఐ కేంద్రాల్లో మద్దతు ధరకు పత్తిని విక్ర యించే దళారీలకు అడ్డుకట్ట పడనున్నది. కనీస మద్దతు ధర పథకం కింద పత్తి సాగుదారులు ప్రయో జనాలను పొందడా నికి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సీసీఐ అభ్యర్థిస్తోంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8,110గా ప్రకటిం చింది. కనీస ధర పొందాలంటే యాప్‌లో ముందుగా రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయ సమయంలో స్లాట్ బుక్ చేసుకోవా లి. ఏ రోజు సీసీఐ కేంద్రంలో వారు పత్తి విక్రయించాలో వివరాలు తెలుపుతూ యాప్ సమాచారం ఇస్తుంది. ఇలా చేయడం వల్ల రోజుల తరబడి నిరీక్షించాల్సిన బాధ రైతుల కు తప్పుతుంది. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ వెసులు బాటు ఉంటుంది. వేసవిలో సాగు చేసిన పత్తి మొదటి దశ కాపు పత్తి తీస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ దశల్లో పత్తి సాగు ఉంది. అయితే యాప్ విధానం బాగు న్నా అందరి వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని రైతులు చెబుతు న్నారు. స్మార్ట్ మొబైల్ ఉన్న రైతులకు మా త్రమే ఈ యాప్ ఉప యోగపడూతుంది. ఈ పరిస్థితుల్లో రైతులకు యాప్ వినియోగంపై వ్యవ సాయశాఖ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

రైల్వేస్టేషన్‌లో సబ్ వే మూత

● వాన నీటి లీకులతో రాకపోకలకు అంతరాయం



మూసేసిన సబ్ వే



సబ్ వేలో కారుతున్న నీరు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే స్టేషన్‌లో నిత్యం వేల మంది ప్రయాణికులు వివిధ ప్లాట్‌ఫాంల పైకి చేరుకోవడానికి వినియోగించే సబ్‌వేని రైల్వేశాఖ తాత్కా లికంగా మూసేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు లీకు అయి సబ్‌వేలోకి చేరింది. అడుగు నుంచి రెం డు అడుగల ఎత్తులో నీరు చేరింది. సబ్‌వే మార్గంలో రాక పోకలకు ఆటంకంగా మారి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురౌతు న్నారు. మోటార్లు పెట్టి నీటిని తోడిస్తున్నా ఊట దిగుతుండ టంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితి నెలకొన్నది. ఈ నేప థ్యంలో రైల్వేశాఖ సబ్‌వేలోకి నీరు లీకేజీ కాకుండా అత్యవసర మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించింది. దీంతో గురువారం ఉదయం నుంచి సబ్‌వేని మూసేసింది. ప్రయాణికు లు ప్రత్యా మ్నాయంగా అన్ని ప్లాట్‌ఫాంలను కలిపే ఫుట్‌వోవర్ బ్రిడ్జిని వినియోగించుకోవాలని సూచించింది. వాటికి లిఫ్టుల సదుపా యం ఉన్నందున ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేసింది. వారంలో మరమ్మతులు పూర్తి చేసి సబ్ వేను అందు బాటులోకి తీసుకొస్తామని డివిజనల్ రైల్వే ఇంజనీరింగ్ అధికా రులు తెలిపారు. కాగా ఫుట్ బ్రిడ్జి రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫాం చివరన ఉన్నది. దీని వలన అక్కడి నుంచి నడుచుకుంటూ వృద్ధులు బోగీ వద్దకు చేరుకోవాలంటే కాస్త ఇబ్బందికరమే.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, జేసీ అశుతోష్ శ్రీవాత్సవ, కమిషనర్ పులి శ్రీనివాసులు

పచ్చదనం.. పరిశుభ్రతకు సహకరించాలి

స్వచ్ఛతోత్సవ ర్యాలీలో కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పచ్చదనంతో పరిశుభ్రమైన జిల్లాగా గుంటూరును మార్చు కోవడానికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురు వారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి హిందూ కళాశాల కూడలి వరకు స్వచ్ఛతోత్సవ అవగాహన ర్యాలీ జరిగింది. కలెక్టరేట్ ఎదుట ఐలాండ్‌కు స్వచ్ఛ పెయిం టింగ్ వేసిన అనంతరం కలెక్టర్ ర్యాలీకి జెండా ఊపి ప్రారం భించారు. అనంతరం హిందూ కళాశాల కూడలిలో విద్యా ర్థులు, ఉద్యోగులతో జీఎంసీ డిప్యూటీ మేయర్ షేక్ సజిలా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థను పచ్చదనం, పారిశుధ్యంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపా లన్నారు. వ్యక్తిగత, సామాజిక శుభ్రత పాటిస్తూ స్వచ్ఛ జిల్లా రూపకల్పనలో అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. డయేరియా లక్షణాలతో 17 ప్రాంతాల నుంచి బుధవారానికి జీజీహెచ్‌లో 33 మంది చికిత్స పొందుతున్నారని వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. అన్నివిభాగాల అధికారుల తో డయేరియాపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛ నగరంగా గుంటూరును తీర్చిదిద్దుకోవడానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువతను భాగస్వాములను చేస్తామ న్నారు. ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ మాట్లాడుతూ సుందర, స్వచ్ఛ నగరంగా గుంటూరును తీర్చిదిద్దుకోవడానికి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్‌శ్రీవాత్సవ, డీఆర్వో ఖాజావలి, జీఎంసీ ఏసీ చల్లా ఓబులేశు, ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, అధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



నందివెలుగు ఆర్వోబీ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

సాకులు చెప్తే ఉపేక్షించేది లేదు

● నందివెలుగు ఆర్‌వోబీ పనులపై పెమసాని హెచ్చరిక

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): 'నందివెలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్‌వోబీ) పనులు నత్తనడకన సాగితే ఉపేక్షించేది లేదు. పనులు మరింత వేగవంతం కావాలి..' అంటూ కేంద్ర సహా య మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను హెచ్చ రించారు. గుంటూరు- నందివెలుగు రోడ్డులోని ఆర్‌వోబీ పనులను ఆయన గురువారం పరిశీలించారు. పనులు అనుకున్నంత వేగంగా జరకపోవడంపై అధికారులను ఆయన ప్రశ్నించారు. నిర్దేశించిన కాలపరిమితి ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పీఎంఏవై 2.0 గడువు పెంపునకు ప్రయత్నం

పీఎంఏవై 2.0 పథకం కింద ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టుకునే వారికి రెండు నెలలు గడువు పెంచేలా ప్రయత్ని స్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలి పారు. పెమ్మసానిని క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులు కలిసి పలు అంశాలపై మాట్లాడారు. గుంటూరు, పొన్నూరు, తెనాలిలో 11,412 మంది లబ్ధిదారులతో గృహప్రవేశం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని పెమ్మసాని అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో పీడీ జేవీఎస్ఆర్‌కేవీ ప్రసాద్, గుంటూరు, తెనాలి ఈఈలు పాల్గొన్నారు.

అప్రమత్తతో విధులు నిర్వహించాలి

● అసెంబ్లీ సమావేశాల భద్రతా సిబ్బందితో ఎస్పీ

వెలగపూడి(తుళ్లూరు), సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. వెలగపూడి సచివాలయం వద్ద భద్రతా చర్యలను గురువారం ఆయన పరిశీలించి పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే వీవీఐపీ, వీఐపీ, మీడియా, సందర్శకులు ప్రవేశించే గేట్లను పరిశీలించారు. రోడ్లపై ఎక్కడా అనవసర వాహనాల పార్కింగ్ లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.



సచివాలయం వద్ద బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

వరుస విపత్తులు



తురకపాలెంలో వైద్య సేవల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ అన్సారియా (పాతచిత్రం)

తురకపాలంలో మిస్టరీ మరణాలు

మిస్టరీగా మరణాలు.. ప్రబలుతున్న డయేరియా.. ఓ మోస్తరు వర్షాలకే మునిగిపోతోన్న వీధులు, కాలనీలతో స్తంభించిపోతోన్న జనజీవనం.. ఇలా వరుసగా ఒకదాన్ని మించి మరొకటి అన్నట్లుగా గుంటూరు నగరాన్ని విపత్తులు వెంటాడుతున్నాయి. సాధారణ జ్వరాలతో గుంటూరు నగర శివార్లలోని తుర కపాలెంలో మూడు నెలల్లో ముప్పై మందికి పైగా మరణించగా ఇప్పటి వరకు వాటి గురిం చి అధికారులు తేల్చలేకపోయారు. ఎయిమ్స్ తో పాటు కేంద్ర, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖల పర్యటనతోపాటు ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు ఇంటింట ఆరోగ్య సర్వే, వైద్య పరీక్షలు నిర్వహించాయి. మరణాలు ఒక కొలిక్కిరాగా మిస్టరీ మాత్రం ఇంతవరకు వీడలేదు. తురకపాలెం సమస్య కొలిక్కి వస్తుందను కుంటుండగానే వాంతులు, విరేచనాలతో నగరంలోని అనేక ప్రాంతాల్లో ప్రబలిన డయేరి యా నగరవాసులను వణికిస్తోంది. దీనికితోడు గతంలో ఎన్నడూ లేన్నట్లు నాలుగైదు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాలతో నగరంలోని శివార్లతో పాటు ప్రధాన రోడ్లు సైతం ముంపుబారిన పడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

● తేరుకోకముందే ప్రబలుతున్న డయేరియా ● వర్షం వస్తే చెరువులా మారుతోన్న గుంటూరు ● కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలంటోన్న ప్రజలు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన గుంటూరులో గత కొన్ని రోజులుగా వరుస విపత్తులు సంభవిస్తు న్నాయి. దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తించిన తురకపాలెం మిస్టరీ మరణాలు మరువక ముందే నగరంలో కొత్తగా డయేరియా ప్రబ లుతున్నది. మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్య శాఖల నిర్లిప్తతే ఇందుకు కారణమన్న విషయం బహిరంగ రహస్యమే. ఇక పది నిమిషాల పాటు వర్షం కురిసిందంటే నగరంలో 70 శాతం పైగా ప్రాంతాలు చెరువుల్లా మారిపో తున్నాయి. ఇక శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి వరద నీరు ప్రవహిస్తూ ప్రజారోగ్యాన్ని బలిపీఠం ఎక్కిస్తోన్నది. వాన పడుతుందంటే ప్రజలు వణికిపోతున్నారంటే పరిస్థితి అర్థం చేసు కోవచ్చు. వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారు తున్నా అధికారులు పట్టీపట్టనట్లుగా ఉంటు న్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఉన్నతాధికారులు ఉదా సీన వైఖరి కారణంగానే నగరంలో వరుస విపత్తులకు కారణమన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వర్షాకాలం అంటేనే అంటు వ్యాధులు ప్రబలే కాలం అని అందరికీ తెలుసు. అయినా ప్రజారోగ్యంతో ముడిపడి ఉన్న శాఖలు తగిన చర్యలు చేపట్టలేకపోవడమే తురక పాలెం మిస్టరీ మరణాలు, నగరంలో నమోదు అవు తున్న డయేరియా కేసుల కు కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



జీజీహెచ్‌లో అతిసార బాధితులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

శాఖల మధ్య సమన్వయ లోపం..

కొన్ని శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించింది. తురకపాలెం ఉదంతమే తీసుకుంటే వరుస గా మరణాలు సంభవిస్తున్నప్పుడు వైద్య ఆరోగ్య శాఖ, జీజీహెచ్, పంచాయతీరాజ్ శాఖలు ముందస్తుగా అధికారులకు నివే దించి తగిన సాయం కోరాల్సింది. ఆ పని



గుంటూరు : ఓ వీధిలో వర్షపు నీరు

చేపట్టకపోవడంతో పరిస్థితి చేయి దాటింది. నగరంలో ఎక్కడిక్కడ ఖాళీస్థలాల్లోకి మురు గునీరు చేరి అందులో దోమలు వ్యాప్తి చెందు తున్నాయి. పైకి ఎన్ని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టినా అధ్వాన పారిశు ద్ధ్యాన్ని అరికట్టలేకపోతున్నారు. వాయు కాలు ష్యంలో గుంటూరు హాట్‌స్పాట్‌గా ఉందని ప్రభుత్వం కూడా హెచ్చరించింది. అయినా నగరపాలకసంస్థ ఆ స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. తాగునీటిని నగర పాలక సంస్థ పకడ్బందీగా క్లోరినేషన్ చేసి ప్రజలకు సరఫరా చేయాలి. పైపులైన్ల లీకులను అరికట్టాలి. అయితే ఈ దిశగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో సమస్య వచ్చిన తర్వాత దానిని ఎదుర్కోవడం కంటే అసలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో స్పష్టం చేశారు. ఆ మేరకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ముందుచూపుతో వ్యవహరించ కపోతే ప్రజల్లో ప్రభుత్వ పాలనపై అసం తృప్తి స్థాయి పెరిగే అవకాశాలున్నాయి.



లాటరీ నిర్వహిస్తున్న జేసీ శ్రీవాత్సవ, డీఆర్వో ఖాజావలి, డీసీ శ్రీనివాసులు

26 మద్యం బార్లకు లాటరీ

● 41 బార్లకు మళ్లీ నోటిఫికేషన్‌పై కసరత్తు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రీనోటిఫికేషన్‌లో నిబంధనలకు అనుగుణంగా దరఖా స్తులు వచ్చిన 26 బార్లకు లాటరీ ద్వారా లైసెన్స్ దారులను ఎంపిక చేశారు. కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో గురువారం లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భం గా దరఖాస్తుదారుల సమక్షంలో జేసీ అశుతోష్ శ్రీవాత్సవ లాటరీ నిర్వహించారు. జిల్లాలో రెండో విడతలో 67 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించగా, 26 బార్లకు నాలుగు చొప్పున 104 దరఖాస్తులు వచ్చాయి. వీటికి మాత్రమే లాటరీ నిర్వహించి లైసెన్సీలను ఎంపిక చేశారు. మిగిలిన 41 బార్లకు సంబంధించి మూడో సారి నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానిం చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో డీఆర్వో ఖా జావలి, డీసీ డాక్టర్ కే శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లకు రేపు ముఖ్యమంత్రి రాక

మాచర్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర- స్వ చ్ఛాంధ్ర కార్యక్రమానికి ఈ నెల 20న మాచర్ల పట్టణంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ క్రమంలో ముఖ్య మంత్రి పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీశైలం రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటే కార్య క్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

మనసు పెడితే.. ఆవిష్కరణలు సాధ్యమే

● పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం



గుంటూరు (విద్య) సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మనసు పెడితే.. ఏ ఆవిష్కరణలు అయినా సాధ్యమేనని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ ప్రమోషన్స్ అండ్ కొలాబరేషన్స్. ఈ సెల్ ఆధ్వర్యంలో " ఇట్స్ మై స్టోరీ" అనే ఇతివృత్తంతో గురువారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లేశం మాట్లాడుతూ తన తల్లి గంటల తరబడి కూర్చుని "అసు" పనిని చేస్తుండేదని చెప్పారు. దీని వల్ల ఆమె భుజాలు, చేతులు నొప్పితో బాధపడేవారని తెలిపారు. ఒక చీరకు అసు పోయాలంటే దాదాపు 9 వేల సార్లు చేతిని అటు ఇటూ తిప్పాల్సి వచ్చేద న్నారు. తన తల్లి కష్టాన్ని తగ్గించడానికి యంత్రాన్ని తయారుచేయాలనే సంకల్పం మొదలైందన్నారు. ఎన్నో కష్టాలు, అవాంతారల మధ్య దాదాపు 7 సంవత్సరాల పాటు నిరంతర ప్రయత్నాల తర్వాతనే "అసు యంత్రం" విజయవంతమైందని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డైరక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన కేఆర్ఎంబీ చైర్మన్

విజయపురిసౌత్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టను గురువారం కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బీపీ పాండే సందర్శించారు. సాగర్ డ్యాం క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీటిని పరిశీలించారు. సాగర్‌కు వస్తున్న ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, 420 గ్యాలరీ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రంతోపాటు కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల పనితీరును అధికారులు చైర్మన్ పాండేకు వివరించారు. అనంతరం డ్యాంపై స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఎంబీ సభ్యుడు కేకే జంజిద్, డీఈలు మురళీధర్, స్వరూప రాణి, జేఈ హిమబిందు, భారతి పాల్గొన్నారు.

వీఆర్ ఎస్ఐపై అత్యాచారం కేసు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళపై వీఆర్‌లో ఉన్న ఎస్ఐ డి.వెంకటకృష్ణ అత్యాచారానికి పాల్పడినట్లు లాలాపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఐపీడీ కాలనీకి చెందిన తనపై ఎస్ఐ వెంకటకృష్ణ అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. చేబ్రోలులో ఎస్ఐగా పనిచేస్తున్న సమయంలో వెంకటకృష్ణకు ఆమెతో పరిచయం ఉంది. గతంలో వారి మధ్య మనస్పర్థలు రావడంతో ఆమె అప్పట్లో ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో వెంకటకృష్ణను వీఆర్‌కు పంపారు. అప్పట్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమెను వైద్య పరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు.

20 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల



విజయపురిసౌత్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువున ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు గురువారం 20 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 588.00 అడుగులు ఉంది.ఇది 306.10 టీఎం సీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,629, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,333, 20 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,57,800, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 2,11,962 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 2,11,962 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలకు 2,03,905 క్యూసెక్కుల నీరు విడుదల

రెంటచింతల,సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 13 గేట్లను 3 మీటర్ల మేర ఎత్తి 2,03,905 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామని ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం, గిరిబాబులు చెప్పారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు రెండు యూనిట్ల ద్వారా 0.8237 ఎంయూల విద్యుదుత్పత్తి చేయగా గురువారం ఉదయం నుంచి విద్యుత్ త యారీని నిలిపివేశామన్నారు. ఎగువన సాగర్ నుంచి 2 లక్షల 5 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.36 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.984 టీఎంసీలకు సమానమన్నారు.



టెయిల్ పాండ్ : 13 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కొనసాగుతున్న వరద ఉధృతి



ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతో పాటు, ప్రధాన వాగుల నుండి 1,24,746 క్యూసెక్కుల వరదనీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 1,10,100 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 8,124, పశ్చిమ డెల్టాకు 6,522 వదులుతుండగా, గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఉపేక్షించేది లేదు

● జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న జడ్పీ చైపర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా హెచ్చరించారు. తురక పాలెం ప్రజలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఆమె గ్రామస్తులతో మాట్లాడారు. మరణాల గల కారణాలపై బాధితులతో మాట్లాడారు. గ్రామంలో సంభవించిన మరణాల పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి కొంత నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో సురక్షితమైన తాగునీరు అందించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. గ్రామంలో పరిస్థితిలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ, డీపీఓ, ఎంపీడీవో లకి సూచనలు చేశామని వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అక్కడి పరిస్థితులను చెర్‌పర్సన్‌కు విన్నవించారు. పలకలూరు నుంచి పైపులైన్ ద్వారా తమ గ్రామానికి నీటిని అందించాలని కోరగా అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటానని చైర్ పర్సన్ వివరించారు. అదేవిధంగా ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి బిల్లులను సీఎంఆర్ఎఫ్ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్‌ఓను కోరారు. పరీక్షల రిపోర్టులను గ్రామస్తుల కోరిక మేరకు అందజేయాలని సూచించారు. అనంతరం రక్షిత మంచినీటి పథకం వద్ద ఆటోమేటిక్ ఫ్లోర్ నేషన్ విధానాన్ని సమీక్షించారు. 24 గంటలు మెడికల్ క్యాంపు, 108 అంబులెన్స్ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. చెర్సన్‌తో పాటు డి ఎం అండ్‌హెచ్‌ఓ కె.విజయలక్ష్మి, డీపీఓ సాయికుమార్, డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

● విద్యుత్ భవన్ ఎదుట జేఏసీ ఉద్యోగుల ధర్నా



నిరసన తెలియజేస్తున్న విద్యుత్ సంఘాల జేఏసీ నాయకులు, ఉద్యోగులు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగ సంఘాలు గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. గుంటూరు సంగడిగుంటలో ఉన్న విద్యుత్ భవన్ ఎదుట జేఏసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాల సమస్యల పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారంలో యాజ మాన్యం మొండి వైఖరి అవలంబిస్తోందన్నారు. గత ఐదేళ్ల పాలనలో అన్ని విధాలా ఉద్యోగులు మోసపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, డైరెక్ట్ పేమెంట్‌తో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. జేఏసీ కన్వీనర్ ఎంవీ రాఘవరెడ్డి, కో- చైర్మన్ శేషారెడ్డి, ఓసీ అసోసియేషన్ నేత శ్రీనివాసరావు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు బాలకాశయ్య, కట్టా నాగరాజు, జిల్లా చై ర్మన్ ఎం.వీరాంజనేయులు, కన్వీనర్ ఎన్ విజయకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, గణపతి, సందీప్ పలువురు ఉద్యోగ సంఘాల నాయకులున్నారు.

సబ్సిడీలు ఇవ్వకుంటే వస్త్ర పరిశ్రమ మూతే

● ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ నేతల డిమాండ్



గుంటూరులోని ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్‌లో సమావేశమైన నేతలు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా వస్త్ర పరిశ్రమ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోందని ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం సబ్సిడీల బకాయిలు రూ.900 కోట్లు విడుదల చేసి ఆదుకోకపోతే మరికొన్ని నెలల్లోనే మిల్లులన్నీ శాశ్వతంగా మూతబడటం ఖాయమని తెలిపారు. గురువారం ఉదయం గుంటూరులోని ఏపీ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ కార్యాలయంలో ముఖ్య నేతలు సమావేశమై చర్చించుకుని ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు. అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ పి.కోటిరావు సమస్యలను వివరించారు. 2000-15 మధ్య ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు సబ్సిడీలు విడుదల చేసేవన్నారు. దీంతో 2015 నాటికి రూ.25 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆ తర్వాత పరిశ్రమ అభివృద్ధి, విస్తరణ నిలిచిపోయిందని చెప్పారు. అమెరికాకి ఎగుమతులు క్షీణించడంతో మార్కెట్ షేరు పడిపోయిందన్నారు. 2013లో ఇక్కడి నుంచి 400 లక్షల టన్నుల బేళ్ల ఉత్పత్తి జరిగితే నేడు 295 నుంచి 300 లక్షల టన్నుల బేళ్లకు పడిపోయిందన్నారు. గతంలో యూనిట్ ధర రూ.5 నుంచి రూ.6 మధ్య ఉంటే ఒకేసారి 2020-21లో దానిని రూ.9కి పెంచారన్నారు.. కేజీ నూలు ఉత్పత్తి చేయాలంటే ఐదు యూనిట్ల విద్యుత్ వాడకం జరుగుతుంది. దీంతో ఉత్పత్తి ధర పెరిగిపోతుందన్నారు. గత పదేళ్లలో 10 నుంచి 12 పరిశ్రమలకు ఒక్క రూపాయి సబ్సిడీ కూడా విడుదల కాలేదన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.200 కోట్ల సబ్సిడీ మాత్రమే విడుదల చేసిందన్నారు. తాము ఈ సమస్యలన్నింటిని సీఎం చంద్రబాబుకు నివేదించామని, ఆయన ఒక కమిటీ వేసి అధ్యయనం చేయించారన్నారు. అయితే సబ్సిడీ విడుదలలో జాప్యం జరుగుతోందని తెలిపారు. యూనిట్‌కి రూ.2 ప్రోత్సాహకం రూపంలో ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు. అలానే ఎలక్ట్రిసిటీ డ్యూటీని గత వైసీపీ ప్రభుత్వం రూ.0.06 పైసల నుంచి ఒకేసారి రూపాయికి పెంచిందని, ఇంత డ్యూటీ దేశంలో మరెక్కడా లేదన్నారు. అసోసియేషన్ వైస్‌చైర్మన్ సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టెక్స్‌టైల్స్ పాలసీ అనేది రాలేదన్నారు. దీని వలన 2018-23 మధ్య ఏర్పాటు చేసిన పరిశ్రమలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఎల్ రఘురామిరెడ్డి, పీ చలపతిరావు, కేవీరెడ్డి, జీ పవన్, జీ సాత్విక్, యూఎం కుమార్ పాల్గొని ప్రసంగించారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



గోవులకు ఆహారం పెడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గోవులను రక్షిస్తే అన్ని సంస్కృతి, సంప్రదాయాలు రక్షించబడతాయని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరాన్ని గురువారం రాత్రి ఆయన సందర్శించారు. ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషణం, అర్చకులు.. మాధవ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోమాత, గోశాలను సందర్శించారు. గోవులకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ గో సేవ గోవిందుని సేవ అన్నారు. పితృ కార్యముల మాసంలో సకల దేవతల నిలయమైన గోవులను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పావని, ఎన్టీఆర్ జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాల అధ్యక్షులు ఎ.శ్రీరామ్, ఐ.శ్రీదేవి, గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, నేతలు జవ్వాది అమ్మయ్య చౌదరి, బొక్కా నరసింహారావు, మునగాల నాగేశ్వరరావు, సాంబశివరావు, రవికిరణ్, కొల్లి బాబూరావు, అద్దంకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	139, 150, 157
చికెన్ విత్ స్కిన్(కిలో)	264.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	274.00

పంట కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వడ్డి ముక్కల గ్రామం వద్ద పంట కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం వడ్డి ముక్కల నుంచి యడవల్లి వెళ్లే రహదారి పక్కన ఉన్న పంట కాల్వలో వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 50 ఏళ్ల ఉన్న మృతుడి సమాచారం తెలిసిన వారు రూరల్ పోలీసు స్టేషన్లో తెలపాలని పోలీసులు కోరారు.

డిపాజిట్ల పెంపునకు శ్రద్ధ చూపాలి : డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, సెప్టెం బరు 18(ఆంధ్రజ్యోతి): సహకార బ్యాంకుల్లో డిపాజిట్ల పెంపునకు అధికారులు, ఉద్యోగులు మరింత శ్రద్ధ చూపాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సూ చించారు. గుంటూరు బ్రాడీపేటలో ఉన్న ఎన్టీఆర్ సహకార భవన్‌లో గురువారం జిల్లాలోని బ్యాంకు మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని బ్యాంకుల వారీగా వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. బ్రాంచ్‌లలో అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రుణాల మంజూరులో కూడా పారదర్శకత పాటించడంతో పాటు నిబంధనలు పక్కాగా అమలు చేయాలన్నారు. రికవరీలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ సీఈవో సీహెచ్ అజయ్‌కిషోర్, జీఎంలు వీవీఎస్ ఫణికుమార్, మాధవి, ఏజీఎంలు, జిల్లా మేనేజర్‌లు ఉన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మక్కెన, సీఈవో అజయ్‌కిషోర్

40,148 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,332 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,148 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 8,265 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	12300
334	10500	14400	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	13800	334	10500	14600
273	----	----	నెంబరు. 5	10000	13600
341	10000	15300	273	----	----
4884	----	----	341	10000	15800
సూపర్ 10	----	----	4884	10000	13700
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14700	తేజ	10000	14800
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	15400
బ్యాడిగి	10000	15500	దేవనూరు డీలక్స్	10000	14000
దేవనూరు డీలక్స్	10000	14000	తాలుకాయలు	5000	7200



ఉద్యోగావకాశాలు

➥ గుంటూరులో మ్యారేజ్ బ్యూరో నందు వర్క్ చేయుటకు ఫీమేల్ మేనేజర్ కావలెను. వయస్సు 30+, Q : డిగ్రీ + P.G, డేటా ఎంట్రీ వచ్చి ఉండాలి, జీతం : 20,000+ Ex.5 ఇయర్స్ ఎనీ వర్క్, సంప్ర॥ సెల్ : 96406 33359, 9393763666. SPA-6184

కావలెను

➥ వైష్ణవి జూనియర్ కాలేజీ, స్టేషన్ రోడ్డు, తెనాలి నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. MS ఆఫీస్, DTP వచ్చి ఉండవలెను. వెంటనే కాలేజీలో సంప్రదించండి సెల్ : 9290769284. AJG-248924

రియల్ ఎస్టేట్

➥ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. ఫోన్ : 9848986831 SJA-228

PLOT FOR SALE

➥ విజయవాడ న్యూ లాంచింగ్ ఓపెన్ ఫ్లాట్స్ & విల్లాస్ గన్నవరం to పురుషోత్తపట్నం 100ft. రోడ్ ఫేసింగ్ రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA RERA 50% బ్యాంక్ లోన్. గ.21,500/- Hyma Prasad ✆ 99596 45468 AJB-255

FUNCTION HALL

➥తాడేపల్లి నులకపేటసెంటర్‌లో SSSV కన్వెన్షన్ A/C మండపము, ఫంక్షన్ మొత్తం ప్యాకేజీ, మురుగన్ క్వాలిటీ ఫుడ్, 100 కార్స్ పార్కింగ్ అద్దె కొరకు సంప్ర:94935 02289, 99499 11302 AJB-391

జ్యోతిష్యాలయం

➥ పండిత్ ఎస్వీ శాస్త్రి గారు 50 సంవత్సరాలుగా ఆంధ్ర కర్ణాటకలో ప్రసిద్ధి చెందినారు. విద్యా, స్త్రీ పురుష ప్రేమ, లగ్నం, సంతానం, స్త్రీ పురుష వశీకరణ, వ్యాపార, ఆర్థిక కుటుంబ సమస్యలు సంప్ర॥ 7702216858. AJO-240932

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పోయినవి

స్థలం డాక్యుమెంట్ పోయినది

➥ గుమ్మడిదల సీతయ్య S/o. ఏడుకొండలు, D.No: 15-98, బాపయ్యపేట, కొలకలూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, నా యొక్క ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1917/2014, (SRO, దుగ్గిరాల) దుగ్గిరాల నుండి కొలకలూరు వయా నంది వెలుగు సెంటర్లో ఆటోలో వెళ్తుండగా దారిలో ది. 17-09-2025న ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 98483 79929కు తెలుపగలరు. AJG-248925

స్థలం డాక్యుమెంట్ పోయినది

➥ సుద్దపల్లి కోటేశ్వరమ్మ W/o. సాంబశివరావు D.No: 4-35, సాయిబాబాగుడివీధి, కొలకలూరు గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, నా యొక్క ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 1918/2014, (SRO, దుగ్గిరాల) దుగ్గిరాల నుండి కొలకలూరు వయా నందివెలుగు సెంటర్లో ఆటోలో వెళ్తుండగా దారిలో ది. 17-09-2025న ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో 8179370235కు తెలుపగలరు. AJG-248926

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➥ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర:88024 89999 AJB-235805

CHANGE OF NAME

➥ I, SUDA GUROU CHARRAAN S/o Suda Chandra Sekhar R/o 9-237, Prathipadu, Prathipadu, Guntur, Andhra Pradesh - 522034, have changed my name to SUDA VIKRAM KARTHIK. AJH-23332

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి




నేడే బ్రహ్మాండమైన విడుదల



మైత్రి సినిమాస్	- గుంటూరు
సరస్వతి సినిమాస్	- గుంటూరు
గోరంట్ల కాంప్లెక్స్	- ఒంగోలు
లక్ష్మి కాంప్లెక్స్	- తెనాలి
మోహన్ థియేటర్	- చీరాల
విజేత థియేటర్	- నరసరావుపేట

INDRA FILMS

నేడే బ్రహ్మాండమైన విడుదల



నాజ్ అప్సర	- గుంటూరు
హరిహరమహల్	- గుంటూరు
మైత్రి ఫోనిక్స్ మాల్	- గుంటూరు
గోరంట్ల సినిమాస్	- ఒంగోలు
సంఘమేశ్వర	- తెనాలి
లక్ష్మీనరసింహ డీలక్స్	- నరసరావుపేట
మినీ వివిఎస్ఎస్	- అద్దంకి
ఊర్వశి	- మంగళగిరి
రాజ్యలక్ష్మి	- రేపల్లె
అప్సర	- టంగుటూరు
కీర్తి	- వినుకొండ
కృష్ణ మహల్	- చిలకలూరిపేట

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213, 99854 11225, 99854 01877, 99854 04047, 99854 01614

డయేరియా రోగులకు డీఎంహెచ్‌వో పరామర్శ

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి పరామర్శించారు. రోగుల ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే డిశ్చార్జ్ అయిన ఐదుగురి ఇళ్లకు ఆరోగ్య సిబ్బంది వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. వారికి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. ఇంటింటి సర్వే నిర్వహించి, వ్యాధిగ్రస్తులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య సూత్రాలను ప్రజలకు తెలియజేసి చైతన్యవంతులను చేయాలని ఆమె సూచించారు.



ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్తేరు సునీల

27న ఏఎల్‌బీఈడీ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు

గుంటూరు (విద్య) సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న ఏఎల్‌బీఈడీ కళాశాల ప్లాటినం జూబిలీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేస్తేరు సునీల్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం కళాశాల ఆవరణలో ఆహ్వాన పత్రికను అడ్మినిస్ట్రేటర్, ఫార్మర్ సబ్ జడ్జి ఆఫ్ కేరళ జోసెఫ్ పీఎస్ ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ వేస్తేరు మాట్లాడుతూ ఈ వేడుకలకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.

జీఎస్టీ తగ్గింపు పేదలకు వరం - ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 నిరుపేదలకు వరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు జీఎస్టీ ప్రయోజనాలను తెలియజేయాలని కూటమి నేతలకు పిలుపునిచ్చారు. 12 శాతం వరకు ఉన్న నిత్యావసర సరుకులపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించారని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ శానిటరీ నాప్‌కిన్స్ పైన పన్ను ఎత్తేవేయడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్ నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచే విధంగా, వారి ఆర్థిక ప్రగతికి చేయూతను అందించేలా కృషి చేస్తోందని తెలిపారు.

సీజనల్ వ్యాధులపై కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల సమాచారానికి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారి యా తెలిపారు. 0863- 2234014 నంబరుకు ఆరోగ్య సమస్యలు, అంటు వ్యాధులు, అతిసార, డెంగీ, మలేరియా అనుమానాలు ఉన్నా తక్షణం సమాచారం అం దించాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరా ల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్య అధికారులు, జిల్లా యంత్రాంగం అందిస్తున్న సూచనలు, సలహాలు పాటించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

మహాభారతంపై ఆధ్యాత్మిక ప్రవచనం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం పద్మావతి కల్యాణ వేదికపై గురువారం మహాభారతం అరణ్య పర్వంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఆలయ పాలకమండలి సభ్యులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకూర్మనాథస్వామి మహాభారతంలోని అరణ్యపర్వాన్ని భక్తులకు సవివరంగా తెలియజేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పోటీ

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రమంతటా పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్‌కుమార్ ప్రకటించారు. గురువారం బ్రాడీపేటలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాల్టీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీల్లోనూ తమ పార్టీ నేతలను పోటీకి నిలబెడతామన్నారు. సమావేశంలో ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ టీ సేవ కుమార్, తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కొడుకు వేధింపులతో తండ్రి ఆత్మహత్యాయత్నం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొడుకు వేధింపులు తాళలేక తండ్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన పట్టణంలోని నగరాలులో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. నగరాలులో ఉంటున్న పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామానికి చెందిన బూసిరాజు వెంకట్రావుకు ఇద్దరు కొడుకులు, కుమార్తె సంతానం ఉన్నారు. ఆస్తి పంపకాల విషయంలో పెద్ద కుమారుడు బుసిరాజు కోటేశ్వరరావు తో ఏర్పడిన వివాదంతో మనస్తాపానికి గురైన వెంకట్రావు.. ఎలుకల మందు తాగాడు. దీంతో ఆయనను వెంటనే జీజీహెచ్‌కు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

22 నుంచి దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పొన్నూరు రోడ్డు సంగడిగుంట శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 2 వరకు దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మల్లం సత్యనారాయణ తెలిపారు. దేవస్థానంలో గురువారం కరపత్రాలను విడుదల చేశారు.

వక్ఫ్ ఆస్తులను సందర్శించిన చైర్మన్ అజీజ్



భూములను పరిశీలిస్తున్న వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): నగర శివారులోని పలు వక్ఫ్ ఆస్తులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. గురువారం నగరానికి వచ్చిన ఆయన వాసవి నగర్, రెడ్డిపాలెంలోని నిర్కీ సర్వీసెస్, షాహీ జామియా మసీదులకు సంబంధించిన 260 ఎకరాల భూములను పరిశీలించారు. అనంతరం లాలాపేటలోని షాహీ జామియా మసీదుని సందర్శించి ముత్తవల్లీలు, పేష్ ఇమామ్‌లతో సమావేశమయ్యారు. ఆదాయాన్ని పెంచి నిరుపేద ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీం అన్సారీయాను మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ సమస్యలపై ఇరువురు చర్చించారు. వక్ఫ్ బోర్డ్ సీఈవో మొహమ్మద్ అలీ, డీఆర్వో ఖాజా వలి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

బిహార్ ఓటు పరిణామాలపై రేపు సభ



ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ - జాషువా-పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సీపీఎం కార్యాలయంలో భారత రాజ్యాంగం-ఎన్నికల కమిషన్ - బీహార్ ఓటు పరిణామాలు అంశంపై సభ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు.

జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



జిల్లా జడ్జి బీ సాయి కల్యాణ్ చక్రవర్తిని కలిసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తిని నూతన కలెక్టర్ తమీమ్ అన్సారియా మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలోని ప్రధాన న్యాయమూర్తి కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ జిల్లా జడ్జికి ఇండోర్ ప్లాంట్‌ని అందజేశారు.

సీఎం చంద్రబాబుకు దామచర్ల కృతజ్ఞతలు



సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న దామచర్ల శ్రీనివాసరావు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) సభ్యుడిగా నియమితులైన టీడీపీ నేత దామచర్ల శ్రీనివాసరావు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీ రెరా కార్యవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ శివారెడ్డి, సభ్యులు దామచర్ల శ్రీనివాసరావు, వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, కులదీప్‌లు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా సచివాలయంలో కలిశారు. రెరాకు సంబంధించి అన్ని ఫైల్స్ క్లియర్ చేయాలని, రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి చెందాలని సీఎం సూచించినట్లు నాయకులు తెలిపారు.

రెరా సభ్యుడు దామచర్లకు సన్మానం



శ్రీనివాసరావును సన్మానిస్తున్న రాజా మాస్టారు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రెరా సభ్యుడిగా నియమితుడైన ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావును గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజా మాస్టారు సన్మానించారు. రెరా సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీనివాసరావు రాజా మాస్టారును మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌కు ఉద్యమ కార్యాచరణ నోటీసు



కలెక్టర్ అన్సారియాకు నోటీసు అందిస్తున్న అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి ఉద్యమ కార్యాచరణ నోటీసు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమం చేస్తున్నామన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సర్వే విధుల నుంచి విముక్తి కలిగించాలని, మాతృ శాఖలకు అప్పగించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నవి ప్రధాన డిమాండ్స్ అని తెలిపారు. కోశాధికారి ధనలక్ష్మి, వైస్ చైర్మన్ మధులత, మరియదాసు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్



కలెక్టర్ అన్సారియాకు అభినందనలు తెలియజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 18(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తమీమ్ అన్సారీయాను జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గుంటూరు జిల్లా అభివృద్ధిలో జిల్లా పరిషత్ వైపు అన్ని విధాలుగా ముందు ఉంటామని చైర్ పర్సన్ కలెక్టర్ కు తెలిపారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పక్వాడ కార్యక్రమంలో భాగంగా బీజేపీ 14వ మండలంలో అహల్య నర్సింగ్ హోమ్ డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు పాల్గొన్నారు. యడ్లపాటి స్వరూపరాణి, బజరంగ్ రామకృష్ణ, చరక కుమార్‌గౌడ, మంత్రి సుగుణ, సురేష్ జైన్, శివయ్య, అనిల్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి వినతి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లతో జిల్లా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా కోరారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ తమిమ్ అన్సారియాకు ఆయన వినతి పత్రం అందజేశారు. మూడేళ్లగా ఈ సమావేశం నిర్వహించలేదని, దీంతో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చాంద్ బాషా మాట్లాడుతూ ఉద్యోగుల వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కరిముల్లా షాఖాద్రి, లక్ష్మీనారాయణ, కోటా సాహెబ్, పోతురాజు, నాగేశ్వర రావు, ఈశ్వర్ ప్రసాదు, హేమలత, సుమిత్రా దేవి, షబానా ఉన్నారు.



ప్రభుత్వ ఉద్యోగ సంఘ నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా



సంఘీబావం తెలియజేస్తున్న మేదరి సంఘం నాయకులు

వెదురు వస్తువులనే వాడాలి

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వస్తువులను విడనాడాలని, వెదురు వస్తువులనే వాడాలని మేదరి సంఘం నేత, టీడీపీ బీసీ మేదరి సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ ధూళిపాళ్ళ ఏసుబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవం నగర మేదరి సంఘం ఆధ్వర్యంలో లాలాపేట మేదరి బజారులో కార్యక్రమం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొరిగె మస్తాన్‌రావు మాట్లాడుతూ మేదరి సంఘీయులు ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. సంఘం గౌరవాధ్యక్షుడు వెంకటహనుమాన్‌ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ్ళ కిషోర్, మహిళా అధ్యక్షురాలు శిరిగిరికుమారి, తుమ్మల ఏడుకొండలు, పిట్టూరి శ్రీనివాసరావు తదితరులున్నారు.

డయేరియా బాధితులకు పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): జీజీహెచ్‌లో డయేరియా బాధిత రోగులను సీపీఎం, సీపీఐ నాయకులు పరామర్శించారు. వారికి అందిస్తున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వై నేతాజీ, జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి, కె.నళినీకాంత్, ఎల్. అరుణ, ముత్యాలరావు, రావుల అంజిబాబు, విరిగినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న అతిసార బాధితులు

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో 40 మంది డయేరియా బాధితులు చికిత్స పొందుతున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. ఈ మేరకు గురువారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఆసుపత్రిలో చేరిన వారందరికీ ప్రత్యేక మైన వార్డును ఏర్పాటు చేసినట్లు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. కోలుకున్న కొంతమందిని డిశ్చార్జి చేసినట్లు ఆయన తెలిపారు.

గ్రంథాలయాలకు స్మార్ట్ ఫోన్లు



స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు

గుంటూరు (విద్య) సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని 57 గ్రంథాలయాలకు శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ శిక్షణ ఫౌండేషన్(బెంగళూరు) ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ ఫోన్లు పంపిణీ పంపిణీ చేశారు. అరండల్ పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, ట్రస్ట్ శిక్షణ ఫౌండేషన్ సభ్యులు కార్తిక్, బుచ్చిబాబు, రాజారావు, డిప్యూటీ లైబ్రేరియన్ ఝాన్సీ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ఆర్.కుమార్, జూనియర్ అసిస్టెంట్ యాజిలీ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే స్థూలకాయ నివారణ



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీదేవి

గుంటూరు (తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రోజువారీ ఆహారంతో చక్కెర, నూనె వినియోగం తగ్గిస్తే స్థూలకాయం కొంతవరకు నివారించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.శ్రీదేవి తెలిపారు. నగర శివారు భాగ్యనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో స్థూలకాయం నివారణపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం తలపెట్టిన రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సకాలంలో జీతాలు చెల్లించాలి



పీడీ జ్ఞానప్రసూనకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలకు సకాలంలో జీతాలు చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.రమణ గురువారం ఐసీడీఎస్ పీడీ జ్ఞానప్రసూనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రమణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రతి నెల కరెంట్, అద్దె ఇతర బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. బీఎస్ యాప్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. తెనాలి ప్రాజెక్ట్, కొలకలూరు సెక్టారులో పనిచేస్తున్న సిబ్బందికి రెండు నెలల జీతం అందలేదని తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం ధనలక్ష్మి, ఏవీఎస్ కుమారి ఉన్నారు.

స్పెషల్ కెపాసిటి బిల్డింగ్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ కెపాసిటీ బిల్డింగ్ డిప్లొమా కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎస్‌డీఓ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ దరఖాస్తులను ఈ నెల 25వ తేదీ లోపు ఎస్ఎస్ఐఎస్. ఇన్ వెబ్‌సైట్ ద్వారా పంపాలని తెలిపారు.

సింగపూర్ - హాంగ్‌కాంగ్
బిగ్గెస్ట్ గార్మెంట్స్ సేల్
ప్రీమియం బ్రాండ్ కలెక్షన్ | నమ్మశక్యం కాని ధరలు | భారీ శ్రేణి
ప్రారంభ ధర కేవలం రూ.99/-
లాకోస్ట్ - అర్మాని ఎక్స్‌ఛేంజ్ - యారో - వ్యాన్ హ్యూసెన్
జారా - డీజిల్ - టామీ హిల్ఫిగర్ - అమీ ప్యారిస్ - కోచ్
80% వరకు తగ్గింపు
ట్రెండీ ఉమెన్స్‌వేర్ - స్మార్ట్ మెన్స్‌వేర్
ఫార్మల్ & క్యాజువల్ కలెక్షన్స్, లేడీస్ హ్యాండ్‌బ్యాగ్
& ఫర్ఫ్యూమ్ - యాక్సెసరీస్
బ్రాండెడ్ గార్మెంట్స్, షూస్ & యాక్సెసరీస్
● మెన్స్ ప్రీమియం జీన్స్ - షర్ట్ - టీ-షర్ట్
ట్రౌజర్ - ట్రాక్ - లోయర్
● లేడీస్ పార్టీవేర్ కుర్తీ - వెస్ట్రన్ టాప్
ట్యూనిక్స్ - జీన్స్ - క్యాప్రి
బ్రాండెడ్ స్పోర్ట్స్ షూస్ - లెదర్ షూస్
శాండల్స్ - స్లిప్పర్స్ 80% వరకు డిస్కౌంట్‌తో కొనండి
శుక్ర-శని-ఆది
19 20 21
ఉ.10 గం.-రా.10 గం.
FREE ENTRY
VIVAHA CONVENTION
వివాహ కన్వెన్షన్ - ఏటుకూరు రోడ్డు - ఎన్ఆర్ ఇండియన్ పెట్రోల్ పంప్, గుంటూరు సిటీ
FREE PARKING

సుందర మనోహరం సూర్యలంక తీరం

● ఆంధ్ర గోవా.. ప్రకృతి సోయగాలెన్నో.. ● పర్యాటక శాఖ సౌకర్యాలతో..మరింత ఆహ్లాదం
● భక్తుల పుణ్య ప్రదేశం..పర్యాటకులకు వినోద భరితం ● బీచ్ ఫెస్టివల్‌తో దేశవ్యాప్తంగా మరింత ఖ్యాతి



ఆహ్లాదకరమైన సూర్యలంక సముద్రతీరంలో సందడి చేస్తున్న పర్యాటకులు



బాపట్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అత్యంత సుందరమైన, ఆహ్లాదకరమైన సూర్యలంక సముద్ర తీరం విశేష ఖ్యాతినార్జించింది. భక్తజనకోటి మదిలో పదిలంగా జలాశీస్సులు అందిస్తూ.. ఎంతో ప్రాముఖ్యత, మరెంతో ప్రాధాన్యత సంతరించు కుంది. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకుల్ని కనువిందు చేస్తున్న సూర్యలంక సుందర మనోహర వేదికగా విరాజిల్లుతోంది. ఆంధ్ర గోవాగా ఖ్యాతిగాంచిన సూర్యలంక తీరం తూర్పు దిక్కు నుంచి దక్షిణ దిశగా అర్ధ చంద్రాకృతిలో ఉండటం విశేషంగా పేర్కొంటారు. దీనివల్ల తుపాన్‌లు, వరదలు సంభవించినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెబుతుంటారు. అలాగే భావదేవుని ఆశీస్సులు మెండుగా ఉంటాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. సముద్ర తీరం చదునుగా ఉండటంతో పుణ్య స్నానాలు చేసే భక్తులకు, వృద్ధులకు, పిల్లలకు ఈ తీరం ఎంతో అనువుగా ఉంటుంది. తెల్లవారుజామున సూర్యోదయం అత్యంత రమణీయంగా, శోభాయమానంగా కనిపిస్తుంది. దీనిని తిలకించేందుకు తెల్లవారు జామున భక్తులు, పర్యాటకులు ఇక్కడకు విచ్చేస్తుంటారు. పుడమి తల్లిని పులకరింప చేసే ఉదయ భానుడు లేలేత కిరణాలు తొలి చలనం ద్వారా ఆవిష్కృతమై వీక్షకులకి కనువిందు చేస్తాయి. రాష్ట్రంలోని ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచే కాకుండా కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ, ఉభయగోదావరి జిల్లాలు.. హైదరాబాద్ తదితర ప్రాంతాలు నుంచి లక్షలాది మంది పర్యాటకులు, భక్తులు విచ్చేస్తుంటారు. కార్తిక స్నానాల స్వర్గదామంగా విరాజిల్లుతున్న బాపట్ల సముద్ర తీరానికి విదేశీ పర్యాటకులు అనేక మంది విచ్చేస్తుంటారు. ఇక్కడకి వచ్చిన ఎందరికో ఈతీరం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



హరిత సోయగం

పచ్చదనాన్ని వెదజల్లుతూ తీరం దారిపొడవునా ఇరువైపులా విస్తరించిన అడవి ఇక్కడి మరో ప్రత్యేకత. లక్షలాదిగా విచ్చేసే యాత్రికులకు, భక్తులకు ప్రకృతి ప్రసాదించిన మడ చెట్లు.. చల్లని వాతావరణంతో కార్తీక మాసంలో బృందా వనంలా ఉంటాయి. అటవీ శాఖ సంరక్షణలోని జీడి, సరివి, జామాయిల్ తోటలు విస్తారంగా ఉండటంతో వనభోజనాది కార్యక్రమాలకు సౌకర్యంగా ఉన్నాయి.

● కనువిందు చేసే పొగురు

సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించే పర్యాటకులకు ఇక్కడ పొగురు ప్రాంతం ఆకట్టుకుంటుంది. తీరం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ పొగురు ఉంది. కాల్వలు అన్ని సముద్రంలో కలిసే ఈ సన్నివేశం చూడ ముచ్చటగా ఉంటుంది. నల్లమడ వాగు, పేరలి కాల్వలు సముద్రంలో కలిసే ప్రాంతాన్ని పర్యాటకులు ప్రత్యేకంగా సందర్శించి తిలకిస్తుంటారు. సూర్యలంక అందాల వెనుక ఇదో అద్భుతం.

● ఆంజనేయస్వామి ఆశీస్సులు

సముద్రతీరానికి విచ్చేసే యాత్రికులకు తీరంలో వేంచేసియున్న భజనాంజనేయస్వామి వారి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారంలా ప్రసిద్ధి పొందింది. పుణ్య దినాల్లో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. తీరానికి తూర్పు ముఖంగా ప్రతిష్ఠించిన ఈ ఆలయంలో నిత్యం భక్తులు పూజలు చేస్తుంటారు. స్వామి వారి అనుగ్రహం భక్తులపై సదా ఉంటుందని విశ్వసిస్తుంటారు.

● రవాణా, వసతి సౌకర్యం

సూర్యలంక తీరానికి విచ్చేసే యాత్రీకులకు రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. బాపట్ల పట్టణం నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యలంకను సందర్శించేందుకు ఆర్టీసీ సర్వీస్‌లు, ఇతర వాహనాలు ఉన్నాయి. బాపట్ల రైల్వేస్టేషన్ నుంచి ఇక్కడకు నేరుగా విచ్చేసేందుకు ఆటో సర్వీస్‌లు ఉన్నాయి. పర్యాటకులు సేద తీరేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏపీ కాటేజీలు అందుబాటులో ఉన్నాయి. హరితా బీచ్ రిసార్ట్స్ పేరుతో ఈ సదుపాయాలను పర్యాటక శాఖ అమలు చేస్తోంది. ఇవి కాకుండా అనేక ప్రైవేట్ అతిథి గృహాలు, లాడ్జిలు అందుబాటులో ఉన్నాయి.

బీచ్ ఫెస్టివల్‌కు.. విదేశీ అతిథులు..!

ప్రకృతి ప్రేమికులకు కను విందు



సూర్యలంక సముద్రతీరంలో విహరిస్తున్న గూడపక్షులు

బాపట్ల, సెప్టెంబరు18 (ఆంధ్రజ్యోతి): బాపట్ల సూర్యలంక తీరంలో విదేశీ అతిథులు సందడి చేస్తున్నాయి. పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన బీచ్ ఫెస్టివల్ ఆహ్వానంతో.. తామంతా విచ్చేశామన్న సందేశం పర్యాటకులకు ఇస్తున్నాయి. పీతలు తీరంలో ముగ్గులేస్తూ.. స్వాగతం పలుకుతున్నాయి. గూడ పక్షులు విహంగాలతో ఆకాశానికి తోరణాలు కడుతున్నాయి. బంగారు ఉల్లంకి, తురగ పిగిలి, కొల్లేటి కొంగ, సోవాత గువ్వ, జాలె డేగ చేరి.. పండగను మొదలు పెట్టేశాయి.

విదేశీ అతిథులు..

దేశ, విదేశాలు నుంచి ఏటా సూర్యలంక సముద్ర తీరానికి అనేక జాతుల పక్షులు వస్తుంటాయి. 115 రకాల పక్షులు ఈ ప్రాంతానికి వస్తుంటాయని అధికారులు చెబుతున్నారు. మూడు నెలలు ఇక్కడే ఉండి.. సంతానోత్పత్తి చేసుకొని.. తిరిగి వెళ్తుంటాయి. ఆహారం కోసం వచ్చే ఈ పక్షులు మడ అడువులు, పొగురు వద్ద నివాసం ఉంటాయి. ముఖ్యంగా టిబెట్, పశ్చిమాసియా, ఐరోపా, సైబీరియా, మంగోలియా, చైనా వంటి దేశాలు నుంచి వలస వస్తుంటాయి. బీచ్ ఫెస్టివల్ నేపథ్యంలో గూడ పక్షులు గుంపులుగా వచ్చి పొగురు వద్ద కనువిందు చేస్తున్నాయి.

తీరంలో నేస్తాలు..

తాబేళ్లు ఒడ్డుకు వచ్చి గుడ్లు పెడుతున్నాయి. పీతలు ఇసుకలో ముగ్గులు వేస్తున్నాయి. బంగారు ఉల్లంకి, తురగ పిగిలి, కొల్లేటి కొంగ, సోవాత గువ్వ, జాలె డేగ చేరి.. ప్రకృతి ప్రేమికులను రారామ్మని పిలుస్తున్నాయి. ఇక మేమొచ్చాం.. పర్యాటకులదే ఆలస్యమంటూ పండగను మొదలు పెట్టాయి.



జాలెడేగ



సోవాత గువ్వ



సముద్రం నుంచి ఒడ్డుకు వస్తున్న తాబేళ్లు

ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి



వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిసున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీలు అనురాధ, ఆలపాటి, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, శ్రావణ్‌కుమార్, చినరాజప్ప, రామాంజనేయులు, బోడే ప్రసాద్

తుళ్లూరు, (వెంకటపాలెం) సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమవేశాలకు వెళ్లే ముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివారావు గురువారం ఉదయం పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయనతో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, బూర్ల రామాంజనేయులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీలు పంచుమర్తి అనురాధ, ఆలపాటి రాజా ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఆనవాయితీ ప్రకారం శాసన సభా సమావేశాలకు వెళ్లే టప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించి వెళతారు. అయితే అనుకోకుండా ఈ కార్యక్రమం రద్దయ్యింది. దీంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే నివాళి అర్పించి అసెంబ్లీకి వెళ్లారు. జగన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు తీవ్రంగా విమర్శించారు. 11 ఎమ్మెల్యేలుంటే ప్రతి పక్ష హోదా కావాలని జగన్‌రెడ్డి అడగటం హాస్యాస్పదమన్నారు. పదిశాతం బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఉంటుందనే జ్ఞానం కూడా లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం పిరికిపందల చర్య అని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రజా గళం వినిపించలేని వాళ్లు ఎమ్మెల్యేలుగా ఎలా ఉంటారని ప్రశ్నించారు.

ఏపీ రెరా సభ్యుడిగా డీఎస్ఆర్ ప్రమాణ స్వీకారం



దామచర్ల శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) సభ్యుడిగా టీడీపీ నేత దామచర్ల శ్రీనివాసరావు ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవాడలోని కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఆయన ట్యాక్స్ కన్సల్టెంట్‌గా, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్, ప్రాక్టీషనర్స్ కన్సల్టెంట్ సంఘం అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎన్టీఆర్ స్టేడియం కార్యదర్శిగా వ్యవహరించిన దామచర్ల స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారు. డీఎస్ఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ అభివృద్ధికి పనిచేసిన డీఎస్ఆర్ రెరా సభ్యుడిగా నియమితులవడం శుభ పరిణామమన్నారు. దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే నసీర్‌తో పాటు ఇతర ముఖ్య నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, దారపనేని నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నాయుడు ఓంకార్, మేళం సైదయ్య, డీఎస్ఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కొత్తపల్లి నాగేశ్వరరావు, ముప్పా వేణుబాబు, గుర్రం ప్రసాద్, బిల్డర్స్ నాయకులు, రాష్ట్ర ఆడిటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేవీ కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ నరేష్, వీవీ సుబ్రమణ్యం, సాదినేని శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఎన్ భారతీప్రసాద్ డీఎస్ఆర్‌కు అభినందనలు తెలియజేశారు.



ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేస్తున్న దామచర్ల శ్రీనివాసరావు

కుట్టు శిక్షణ.. కుటుంబ పోషణ

● 100 రోజులు శిక్షణ పూర్తి ● స్వశక్తితో జీవించేందుకు ఉపాధి

తీరిక సమయంలో..



ఇంట్లో పనులు పూర్తయ్యాక ఖాళీ సమయంలో కుట్టు శిక్షణకు హాజరవుతున్నా. కుట్టులో మెళకువలు నేర్చుకోవడం ఎంతో ఉపయోగపడింది.

-గోపిశెట్టి లలితకుమారి

స్వశక్తితో బతికేందుకు :



కుట్టు శిక్షణ స్వశక్తితో నిలబడేందుకు ఎంతో ఉపయోగపడింది. ఇంటి పనులకే పరిమితం కాకుండా.. కుట్టులో శిక్షణ తీసుకున్నాను.

-సీహెచ్ త్రివేణి

కుటుంబానికి ఆధారం :



భర్త చనిపోయి ఒంటరి మహిళగా.. కూలీ పనికి వెళ్లాల్సి వస్తోంది. కుట్టు శిక్షణ.. ఇంటిలో ఉండే ఎంతో కొంత సంపాదించి కుటుంబానికి ఆధారంగా నిలిచేందుకు ఉపయోగపడుతుంది.

-చిమటా నాగేంద్రం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇంటికే పరిమిత మైన మహిళలకు కుట్టు శిక్షణ ఆర్థిక వెసులు బాటును కల్పిస్తోంది. కుటుంబ పోషణకు చేయూతనిస్తోంది. గృహిణులు, ఒంటరి మహిళలు, యువతులు తీరిక చేసుకుని గురజాలలోని కుట్టు శిక్షణ కేంద్రానికి క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. కుట్టులో మెళకు వలు నేర్చుకుంటూ.. స్వశక్తిపై జీవించేందుకు భరోసా పొందుతున్నారు. పిడుగురాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం గత మే 21న ప్రారంభమైంది. పల్నాడులో యువతకు బతుకు దెరువు, చేతివృత్తి ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే ఆలోచనతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బీసీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడారు. పిడుగురాళ్లకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయించారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రంలో మొదటి బ్యాచ్ నేటికి 100 రోజులు పూర్తి చేసుకుంది. 90 మంది వరకు పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన యువత, మహిళలు హాజరయ్యారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతిరోజు రెండు విడతలుగా మహిళలకు వివిధ రకాల డిజైన్‌లు, కుట్టు శిక్షణ అందించారు. దూ దేకుల ఖాశింబి, షేక్ హమీషాలు పలు మెళకువలు నేర్పిస్తున్నారు. మూడేళ్ల పాటు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం పిడుగురాళ్లలోనే కొనసాగుతోంది. 100 రోజుల శిక్షణలో 75 రోజులు తక్కువ కాకుండా హాజరైన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌తో పాటు కుట్టు మిషన్‌ను ఉచితంగా అందజేయడం జరుగుతుంది.



మహిళలు కుట్టిన దుస్తులు



కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు

వినియోగదారుల సంతృప్తి శాతాన్ని పెంచాలి

● విద్యుత్‌శాఖ సీఎండీ పుల్లారెడ్డి

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదా రుల సంతృప్తి శాతాన్ని మరింత పెంచేందుకు అధికారులు పనిలో మరింత శ్రద్ధ చూపాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ పి.పుల్లారెడ్డి ఆదే శించారు. గుంటూరు సంగడిగుంటలోనున్న విద్యుత్ భవన్‌లో గురువారం సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్ నేతృత్వంలో గుంటూరు సర్కిల్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరాపై ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. లో వోల్టేజ్ సమస్యలు రాకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సర్వీసుల కనెక్షన్‌లలో జాప్యం చేయవద్దని, నిబంధనల మేరకు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇక బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం చేయవద్దని, వందశాతం పూర్తి చేయా లని సూచించారు. ఇక గృహ విద్యుత్ వినియోగ దారులకు నచ్చజెప్పి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారిలో అపోహలుంటే నివృత్తి చేయాలని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్, ఈఈలు తిరుమలశెట్టి శ్రీనివాస బాబు (గుంటూరు-1), వీవీ చిరంజీవి (తెనాలి), పలువురు ఏడీఈలు, ఏఈలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, వేదికపై డైరెక్టర్ మురళీకృష్ణయాదవ్, ఎస్ఈ రమేష్

పీఎంఏవై ఇళ్లకు ప్రతిపాదనలు పంపాలి: కమిషనర్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 18 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 అమలు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అంగీకార్ 2.0 కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ అధికారులు ఆవాస్ యోజన పథకంలో నిరుపేదలను గుర్తించి ఇళ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

నేడు చేబ్రోలులో నీటి సరఫరా నిలిపివేత

చేబ్రోలు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు గ్రామపరిధిలో శుక్రవారం మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎస్ఎఫ్ ఫిల్టర్ బెడ్స్ వెల్డింగ్ పనులు జరుగనుండటం వలన గ్రామంలో తాగునీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిపోనున్నాయని తెలిపారు. ప్రజలు గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. పనులు పూర్తియిన వెంటనే నీటి సరఫరా పునరుద్ధరించనున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

ఆస్తి పన్ను వసూళ్లలో లక్ష్యం సాధించాలి

● కమిషనర్ శ్రీకాంత్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను సాధించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ఖాళీ స్థలాలను గుర్తించి పన్ను వేయాలని, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వాటికి కూడా పన్ను విధించాలన్నారు. సెప్టెంబరు నెలాఖరుకు పన్ను వసూలును వేగవంగం చేయాలని కోరారు. రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

వైష్ణవి కళాశాలలో వైద్య శిబిరం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు ఎస్.రమేష్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జంక్ ఫుడ్ మానుకుని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వానకాలం జ్వరాలు ప్రబలుతున్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది కమలాకర్‌గుప్తా, శ్యామల, బాజీ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజ్ఞానందసరస్వతి స్వామి

శ్రీవిద్యాపీఠంలో 22 నుంచి దసరా ఉత్సవాలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠంలో ఈ నెల 22 నుంచి దసరా ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రజ్ఞానంద సరస్వతి స్వామి చెప్పారు. ఉత్సవాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. వారాహి దేవి అమ్మవారికి దేవీనవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 21న అమావాస్య పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో 108 కిలోల పసుపుతో అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయని చెప్పారు. ట్రస్ట్ ఛైర్మన్ తన్నీరు శ్రీనివాసరావు, ముద్దాభక్తుని రామకృష్ణ, మనోహర్ పాల్గొన్నారు.


గతుకులమయంగా ఉన్న పినపాడు రైల్వే గేటు వద్ద ప్రాంతం

గతుకులమయంగా పినపాడు రైల్వే గేటు రోడ్డు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పినపాడు రైల్వే గేటు రోడ్డులో గతుకులు కారణంగా వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం నాయకులు తెలిపారు. గేటువేసి, తీసిన తర్వాత ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులు ఒక్కసారిగా వెళ్లే క్రమంలో రోడ్డుపై గతుకుల కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. వెంటనే రైల్వే అధికారులు మరమ్మతులు చేయాలని కోరుతూ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందించామని కార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, శివాజీ తెలిపారు.

చెరువును చెరబట్టారు!

● ప్రశ్నార్థకంగా మత్స్యకేంద్రం మనుగడ
● శాఖల మధ్య సమన్వయలోపంతో రక్షణ కరువు
● అక్రమార్కులకు ఆహారంగా రూడర్ చేపలు
● కబ్జా కోరల్లో చేబ్రోలు ఊర చెరువు


నిడుబ్రోలులోని ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆధీనంలో ఉన్న చెరువు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 18 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ఊరచెరువు కబ్జా కోరల్లో చిక్కుకుంది. నిడుబ్రోలులోని చౌడేశ్వరస్వామి ఆలయానికి చెందిన 20 ఎకరాల చెరువును దశాబ్దాల క్రితం అప్పటి పాలకులు, అధికారులు మత్స్య సంపద, మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసం మత్స్యశాఖకు అప్పగించారు. పొన్నూరు ప్రాంతంలోనే పెద్ద చెరువు కావడంతో దీని సమీపంలో మత్స్యశాఖ 1960లో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ చెరువులో రూడర్ చేపలను పెంచి.. సమీపంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో చేప పిల్లలను ఉత్పత్తి చేస్తోంది. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో చెరువులు, జలాశయాలకు ఏడాదికి దాదాపు కోటి చేప పిల్లలను సరఫరా చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య సంపద పెంపునకు నిడుబ్రోలు ఊరచెరువే కేంద్ర బిందువుగా మారింది. ఇంతటి ఘన చరిత్ర ఉన్న చెరువు నేడు ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం కారణంగా కునారిల్లుతోంది.

అక్రమార్కుల పాలవుతున్న రూడర్ చేపలు

నిడుబ్రోలు ఊర చెరువు ఆరేళ్లుగా ఆలనా పాలనా లేక అక్రమార్కుల పరమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల నిడుబ్రోలు మత్స్య క్షేత్రం అభివృద్ధికి నిధులు నిలిచిపోయాయి. దీంతో మత్స్య క్షేత్రం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఆనాటి నుంచి మత్స్యక్షేత్రం వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. చేప పిల్లల ఉత్పత్తి నామమాత్రంగా మారింది. దీంతో ఊర చెరువులో మత్స్యశాఖ పెంచిన రూడర్ చేపలు 5నుంచి 10కిలోల బరువుకు చేరాయి. అధికారులు చెరువు వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఈ భారీ రూడర్ చేపలను రాత్రివేళ కొందరు అక్రమార్కులు వలల సాయంతో పట్టి అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నారు. ఇటీవల భారీ వర్షాలకు చెరువు నీటితో నిండిపోయింది. చేపలు చిక్కకపోవడంతో చెరువుకు గండి పెట్టి మరీ నీటిని సమీపంలోని అలవల చానెల్‌కు పంపుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు గట్టులు సైతం ఆక్రమణలకు గురై పదుల సంఖ్యలో నివాసాలు, పశువుల చావిడిలు వెలిశాయి. ఈ చెరువు దుస్థితిపై ఇటీవల స్థానికులు ఫిషరీస్ డిపార్టుమెంట్‌ను సంప్రదించగా.. నిధుల లేమి సాకు చెప్పి అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శించారు. అయితే ఈచెరువు తమదేనని దేవదాయశాఖ అధికారులు తమకు అప్పగించాలని కోరినా మత్స్యశాఖ అధికారులు స్పందించడం లేదు. చెరువు కబ్జా కోరల నుంచి రక్షించాలని పురపాలక సంఘ అధికారులను స్థానికులు కోరినా తమ పరిధిలోది కాదుకాబట్టి తాము ఏమీ చేయలేమని తెలిపినట్లు స్థానికులు వెల్లడించారు. ఇదే పరిస్థితి కొనసాగితే చెరువు అక్రమార్కుల బారినపడి కబ్జాకు గురవడమే కాకుండా విలువైన మత్స్య సంపదను కూడా దోచుకుంటారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు దృష్టిసారించి చెరువును సంరక్షించాలని లేదంటే కొద్దికాలంలోనే చెరువు కనుమరుగవుతుందని స్థానికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


అక్రమార్కులు చెరువుకు కొట్టిన గండి

నీట మునిగిన వందల ఎకరాల వరిపైరు


నీట మునిగిన వరిపైరు

చేబ్రోలు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వరుసగా కురుస్తున్న వర్షాలకు చేబ్రోలు మండలంలోని వీరనాయకుని పాలెం గ్రామంలో సుమారు 200 ఎకరాలకు పైగా పంట పొలాలు నీటమునిగాయి. గడచిన వారం రోజులుగా వరిపైరు నీట మునిగి ఉండటంతో రైతులు నీటిని బయటకి పంపించడానికి మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో రెండు మూడురోజులు నీరు బయటకు పోకపోతే వరిపైరు కుళ్లిపోతుందని, దీంతో తీవ్రంగా నష్టపోతామని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైన అధికారులు నీరు బయటకు పోయే కాలువలను శుభ్రంచేయించాలని గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.17,43,969ల 9 నగదు చెక్కులను మండలంలోని లబ్ధిదారులకు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువారం పంపిణీ చేశారు. నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు. పెదకాకాని మండలం ఆగతావరప్పాడు గ్రామం ఏపీఎస్ కాలనీకి చెందిన ఖాదర్ బాషా (17), సయ్యద్ ఖాజావలి (21) లు ఇటీవల అమరావతి దగ్గర కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీళ్లలో పడి చనిపోయారు. వారికి రూ.1,50,000ల చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయాలి: శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరు టౌన్, సెప్టెంబరు, 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో ఆలోచించి తలపెట్టిన టిడ్కో గృహ లబ్ధిదారులకు నిర్దేశిత లక్ష్యంతో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ బుధవారం శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. 2014-19 మధ్య కాలంలో పట్టణంలో ఉన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి మోడల్ కాలనీల టిడ్కో గృహ సముదాయాలను నిర్మించ తలపెట్టిందని తెలిపారు. కానీ గత వైసీపీ పాలకులు టిడ్కో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టారన్నారు. అర్హులైన లబ్ధిదారులను తొలగించి వారి సొంతింటి కలకు దూరం చేశారని ఆరోపించారు. అయితే లబ్ధిదారులు ప్రభుత్వానికి చెల్లించిన వారి వాటా నగదు ప్రభుత్వం తిరిగి వారికి చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న గృహ సముదాయాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి నిర్దేశిత లక్ష్యం ఏర్పాటు చేసుకుని లబ్ధిదారులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు.

రక్షిత తాగునీటి పథకాల తనిఖీ


నీటి పథకాల పైపులను పరిశీలిస్తున్న ఏఈఈ శ్రీనివాసరావు

చేబ్రోలు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు గ్రామ పంచాయతీలు సురక్షితమైన తాగునీరు అందించాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లోని రక్షిత తాగునీటి పథకాల నిర్వహణను ఆయన తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. వర్షాల కారణంగా గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్లలో ఎక్కడైనా లీకులు లేదా దెబ్బతింటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఫిల్లింగ్ ట్యాంకుల్లో రెసిడ్యువల్ క్లోరినేషన్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. మంచాల, తోట్లపాలెం, శ్రీరంగపురం, వేజండ్ల, వీరనాయకుని పాలెం, వడ్లమూడిలోని గౌడపాలెం, గరువుపాలెం గ్రామాల్లో ఆయన స్వయంగా పర్యటించి ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు, బోర్‌వెల్స్, పైపులైన్ లీకులు వాల్‌పిట్స్ శుభ్రతను పరిశీలించారు. 7చోట్ల కొద్దిపాటి లీకులను గుర్తించడం జరిగిందని ఆ వెంటనే పంచాయతీ కార్యదర్శులతో పునరుద్ధరించడం జరిగిందని చెప్పారు. పరిశుభ్రతను పాటించే విధంగా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ఎంసీఓ, ఎస్‌బీఎం, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాటర్ టాంక్ ఆపరేటర్లు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

పంట కాల్వల్లో పూడిక తీయించాలి

● తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన రైతులు

కొల్లిపర, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్మశాన వాటిక నుంచి పోతురాజు గుడి వరకు పంట కాల్వల పూడిక తీయించి రైతులను ఆదుకోవాలని గురువారం తహసీల్దార్ సిద్ధార్థకు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో సిద్ధార్థ డ్రైనేజీ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని రైతులకు సమాధానం ఇచ్చారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఆరిమండ బసవకుటుంబరెడ్డి, నెర్ల గురవారెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, నెర్ల కోటిరెడ్డి, ఆరిమండ మంగారెడ్డి, వంగా శివారెడ్డి, నెర్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

వరద ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలి

కొల్లిపర, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కృష్ణానది వరద ఉధృతిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సిద్ధార్థ సూచించారు. దిగువకు నీరు విడుదల చేయడంతో వరద ఉధృతి కొనసాగుతోంది. గురువారం తహసీల్దార్ సిద్ధార్థ మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర, బొమ్మువానిపాలెం, అన్నవరం గ్రామాల్లోని రేవులను సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. రేవుల్లోకి ఎవరూ వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణానదికి వెళ్లకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు. పడవ నడిపే జాలర్లు తగిన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ, వీఆర్వోలు రామారావు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.


అన్నవరంలంక సమీపంలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్


వీల్‌చైర్ అందిస్తున్న సైనిక అధికారి గుణశీల

దివ్యాంగుడికి రిమోట్ వీల్‌చైర్ వితరణ

తెనాలి క్రైం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): చినరావూరుకు చెందిన మాజీ సైనిక ఉద్యోగి తురుమెళ్ల నాగరాజు కుమారుడికి గుంటూరు జిల్లా సైనిక వేల్ఫేర్ అధికారి గుణశీల గురువారం రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వీవీ రెడ్డి తోడ్పాటుతో రిమోట్ వీల్‌చైర్ అందజేశారు. ప్రతి నెలా రూ.2,500 నగదు అందించేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత సైనిక సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కె.మహరాజ్, ఎండీ ఫరీద్, న్యాయ సలహాదారు నారాయణం కమల్‌కుమార్, ఆనందరావు పాల్గొన్నారు.


వెదురు దినోత్సవంలో పాల్గొన్న మేదరులు

వెదురు దినోత్సవం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గంగానమ్మపేటలో మేదర సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ వెదురు దినోత్సవం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు యోగేష్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి కారణంగా మేదర వృత్తిని నమ్ముకున్న వారి ఆర్థిక పరిస్థితులు మెరుగవడం లేదన్నారు. వెదురుతో తయారుచేసిన వస్తువుల విక్రయాలు మందగించాయని ప్రభుత్వం ఈ వృత్తిని నమ్ముకున్న వారికి పథకాలు, ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో లీలా ప్రసాద్, రాంబాబు, నాగేశ్వరరావు, ఆంజనేయులు, పార్వతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

శారీరక రుగ్మతలకు ఆక్యుపంక్చర్ చికిత్స


సునీల్‌ను సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆక్యుపంచర్ చికిత్స విధానం 108 రకాల శారీరక రుగ్మతలకు పరిష్కారం చూపుతుందని హిప్నాటిజం ఆక్యుపంచర్ నిపుణులు కె.సునీల్ సందీప్ చెప్పారు. గాంధీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయనను సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సత్కరించారు. యాక్టివ్ పార్టిసిపెంట్ అవార్డు పొందిన ఆయనను అభినందించారు. విద్యార్థులు మార్కుల కోసం పోటీ పడే సమయంలో ఎదుర్కొనే ఒత్తిడిని కూడా హిప్నాటిజం మార్గం చూపుతుందన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఇందుకోసం మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. కె.రమేష్, సుధాకర్, కృష్ణ, మార్కండేయులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన

తెనాలి క్రైం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెనాలి తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతనాలను రూ.21వేలు చేయాలని నామినీగా పని చేస్తున్న వీఆర్ఏల వారసులను రెగ్యులర్ చేయాలని, పేస్కేల్ అమలు చేయాలని, అర్హులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లపై వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో వీఆర్ఏల డివిజన్ అధ్యక్షుడు జె.రాజేష్, సంఘం మండల అధ్యక్షులు పి.కిరణ్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


యూరియాను తీసుకుంటున్న రైతులు

యూరియాను సకాలంలో అందిస్తాం

● వేజండ్ల పీఏసీఎస్ అధ్యక్షుడు రియాజ్

చేబ్రోలు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ కాంప్లెక్స్ ఎరువులు నిత్యం అందుబాటులో ఉంచుతామని వేజండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షుడు రియాజ్ అన్నారు. తొలి విడతగా గురువారం రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. ఒక్కో రైతుకు 5 బస్తాల వంతున అవసరమైన రైతులందరికీ యూరియా బస్తాలను అందించినట్లు ఆయన వెల్లడించారు.

కలెక్టర్‌ను కలిసిన జడ్పీ ఛైర్‌పర్సన్

గుంటూరు సిటీ, సెప్టెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తమీమ్ అన్సారీయాను జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గుంటూరు జిల్లా అభివృద్ధిలో జిల్లా పరిషత్ వైపు అన్ని విధాలుగా ముందు ఉంటామని ఛైర్‌పర్సన్ కలెక్టర్‌కు తెలిపారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

క్యాన్సర్ బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ జబీన్, శ్రీఅనిత, గూడూరు వెంకట్రావు తదితరులు

దుగ్గిరాల, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని చెన్న కేశవనగర్‌లో క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఎల్‌ఓసీని గురువారం స్థానిక టీడీపీ నాయకుల చేతుల మీదుగా అందించారు. గత కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపుడుతున్న సాంబయ్య ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని స్థితిలో స్థానిక టీడీపీ నాయకుల ద్వారా మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేశ్ రూ.3.5లక్షల ఎల్‌వోసీని అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తనకు ఆర్థికసాయం అందించిన లోకేశ్‌కు క్యాన్సర్ బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ షేక్ జబీన్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, మాజీఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, మండల తెలుగుయువత అధ్యక్షుడు దేవరపల్లి చంటి, కాకా బాబు, తదితరులు పాల్గొన్నారు. కంఠంరాజకొండూరుకు చెందిన షేక్ మున్నీకి రూ.54,320ల సీఎం సహాయనిధి చెక్కును, కొండూరు రాజకుమారికి రూ.18వేల చెక్కును, మండల అధ్యక్షురాలు శ్రీఅనిత, పోసాని అప్పారావు చేతుల మీదుగా అందించారు.

వెలుగు అధికారులపై సర్పంచుల ఆగ్రహం

● డబ్బులు ఇవ్వకుండానే అప్పు ఎలా చూపిస్తారంటూ మండిపాటు
● రెండు నెలలుగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆరోపణ



వెలుగు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు మండల సర్వసభ్య సమావేశంలో వెలుగు అధికారులపై జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావుతో పాటు పలుగ్రామాల సర్పంచులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అప్పు తీసుకోకుండా డ్వాక్రా సంఘానికి అప్పు ఉందని చూపుతున్నారని, దీనిపై రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఆన్‌లైన్లో చూపిస్తుంది చెల్లించాల్సిందే నంటున్నారు... ఇదెక్కడి న్యాయం అంటూ తిమ్మాపురం సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు ప్రశ్నించారు. మండల సమాఖ్య ద్వారా ఇచ్చిన చెక్కు ఏ అకౌంట్‌కు వెళ్లింది.. ఎవరు డ్రా చేశారో నిగ్గు తేల్చాలంటూ పట్టుబట్టారు. అంతే కాకుండా గ్రామాల్లో మైక్రో ఫైనాన్స్ ఎక్కువగా ఉందని, మైక్రో ఫైనాన్స్‌ను గ్రామాల్లోనికి రాకుండా తరిమి కొట్టాలన్నారు. గ్రామాల్లో వీవోఏల పనితీరుపై కొత్తమల్లాయపాలెం సర్పంచ్ కుందూరి లక్ష్మారెడ్డి అసహనం చేశారు. దీనిపై సీసీ సుబ్బారావు లోన్లు ఇప్పించినప్పుడు వీవోఏలు డబ్బులు తీసుకుంటున్నారంటూ సభా ముఖంగా తెలిపారు. అలాగే ఎరువుల అందించడంలో పలు గ్రామాల సర్పంచులు అసహనం వ్యక్తం చేశారు. పంటల వారీగా ఏ రైతుకు ఎంత అవసరమో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏవోను కోరారు. అలాగే అన్ని శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. ఎంపీపీ దాసరి అన్నమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ బాలశౌరి జన్మదిన వేడుకలు



బాలికకు పండ్లు పంపిణీ చేస్తున్న కొండలరావు తదితరులు

మంగళగిరి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలను గురువారం జనసేన పార్టీ సేన తిరుమలశెట్టి కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాజ టోల్‌గేటు వద్ద గల ఆమోదిని బాలికల ఆశ్రమంలో బాలికలకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకుని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నేత అంకం శ్రీనివాసరావు, సైదులు, విక్టర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛను మంజూరు చేయాలి

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణం సీతానగరంలో ఉంటున్న మేడ కనక అనే మహిళ కొన్నేళ్లుగా దివ్యాంగుల పెన్షన్ కోసం ఎదురు చూస్తోంది. ఎన్నిసార్లు సాయం చేయమని ప్రభుత్వానికి విన్నవించినా అధికారులు పాలకులు స్పందించడం లేదని వాపోయింది. అంగవైకల్యంతో రెండు కాళ్లు పడిపోయాయని, కన్నతల్లి భిక్షాటన చేసి పోషిస్తుందని కన్నీటి పర్యంతమైంది. అన్ని అవసరాలు మంచంలోనే అని తన తల్లి వృద్ధురాలు కావడంతో తనను పోషించే శక్తి లేక రోదిస్తుందని కనక వాపోయింది. మంత్రివర్యులు నారా లోకేశ్ స్పందించి వికలాంగ పెన్షన్ మంజూరు చేయించాలని కనక కోరుతోంది.





తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

● 30 పడకల ఆస్పత్రిగా మార్చండి
● 24 గంటలు వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలి : స్థానికులు వినతి




తుళ్లూరు పీహెచ్‌సీలో రోగులకు ఇచ్చే మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా

తుళ్లూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ల్యాబ్, ఫార్మసీని డాక్టర్లు పేషెంట్లను చూసే రూంలను పరిశీలించారు. కాన్పుల గదిని అందులో ఉన్న వైద్య పరికరాలను, పరిశీలించారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. గర్భిణులకు ఇస్తున్న మందుల గురించి కలెక్టర్ వాకబు చేశారు. పేషెంట్లు వేచి ఉండే ప్రదేశం అపరిశుభ్రంగా ఉండటంతో డాక్టర్ శ్రీనివాసరావుని ప్రశ్నించారు. వెంటనే పరిశుభ్రంగా ఉంచి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ చేస్తున్నారని తెలుకున్న స్థానికులు పీహెచ్‌సీకి వచ్చారు. ఈ భవనం 30 పడకల ఆస్పత్రి కోసం నిర్మించారని కలెక్టర్‌కు తెలిపారు. 2019 లోనే ప్రారంభించారని కానీ ఇంతవరకు వైద్య సిబ్బందిని నియమించలేదని, పరికరాలను సమకూర్చలేదని కలెక్టర్‌కు వివరించారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఇద్దరు సమయానికి వైద్యం అందక మరణించారని తెలిపారు. అంబులెన్స్, 24 గంటలు వైద్య సేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్సారియా మీడియాతో మాట్లాడుతూ పీహెచ్‌సీని, సీహెచ్‌సీ(సామాజిక హెల్త్ సెంటర్) 30 పడకల ఆసుపత్రిగా మార్పు చేయాలని స్థానికులు అడిగారన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం పీహెచ్‌సీలో సిబ్బంది సంఖ్య పెంచాల్సి ఉందన్నారు. వ్యాధులు ప్రబలే సమయం కాబట్టి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో శ్రీనివాసరావు ఉన్నారు.

గంజాయి విక్రేతలు ఆరుగురి అరెస్టు

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి సీఐ వంశీధర్ వివరాలు వెల్లడించారు. బుధవారం వెంగళాయపాలెం టిడ్కో గృహాల్లోని ఒక ఇంట్లో కొంతమంది గుంపుగా గంజాయి తాగుతున్నారనే సమాచారంతో ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో ఆకస్మిక దాడులు చేసి, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న చొప్పవరపు ప్రవీణ్, వెంగళాయపాలేనికి చెందిన చీలి వెంకటేష్, గ్రామంలో ఉంటున్న బాపట్లకు చెందిన చుక్కా ఆనంద్‌బాబు, చల్లావారిపాలేనికి జల్లెడ సాయి శ్రీనివాసరావు, కోబాల్డుపేట రెండో లైన్‌కి చెందిన మేకా అజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని.. వారి నుంచి సుమారు 1230 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వంశీధర్ తెలిపారు.

తాడేపల్లిలో 810 గ్రాములు స్వాధీనం



యువకుల అరెస్టు చూపుతున్న సీఐ వీరేంద్రబాబు

తాడేపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ప్రాతూరు గ్రామంలో గంజాయి కలిగివున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని కృష్ణానది కరకట్ట వద్ద యువకులు గంజాయి తాగుతూ, అక్రమంగా గంజాయి కలిగివున్నారన్న సమాచారంతో దాడి చేశారన్నారు. ఈ దాడుల్లో 9 మంది యువకులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 810 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ వీరేంద్రబాబు తెలియజేశారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి

● వైద్యాధికారి ప్రియంవధ

పెదనందిపాడు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని వైద్యాధికారి ప్రియంవధ అన్నారు. మండలపరిధిలోని పాలపర్రులో స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మహిళలకు క్షయవ్యాధి, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు బీపీ, షుగర్, పరీక్షలు చేసి, చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నందకుమార్, సీహెచ్‌వో ప్రసాద్‌స్వామి, సూపర్‌వైజర్ చెన్నయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీజేలో కృత్రిమ మేథపై వర్క్‌షాపు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి వీజే డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేథపై రెండు రోజులపాటు జరుగనున్న వర్క్‌షాపు బుధవారం నుంచి ప్రారంభమైంది. కాప్ జెమిని (యూఎస్ఏ) సంస్థ అసోసియేట్ డైరెక్టర్ జీ.ప్రసన్న కుమార్ హాజరై కృత్రిమ మేథపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో కృత్రిమ మేథ అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతుందని చెప్పారు. ముఖ్యంగా పరిశ్రమలపై ఏఐ ప్రభావం, మెషిన్ లెర్నింగ్‌లో తాజా అంశాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్‌షాపులో వీజే విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్, పిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవ్వారి సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ జీ.లక్ష్మీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

తాడికొండ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తాడికొండ సర్పంచ్ తోకల సరోజిని అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో పోషిత్ భారత్, సక్షం భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పోషకాహారం ఖరీదైనది కాదని, చౌకగా లభించే అనేక పదార్థాలతో మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెల చిన్నారులకు పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆహారంలో షుగర్, నూనెలు, కొవ్వు పదార్థాలను తగ్గించి తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి మాట్లాడుతూ తల్లులందరూ చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ అధికంగా తీసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరిగే పదార్థాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎంవీ రమణయ్య, షేక్ షాహినా సుల్తానా, హెచ్‌వీ శివకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ శివరామకృష్ణ, వార్డ్‌మెంబర్ సయ్యద్ ఖాజాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

● సీపీఎం నాయకుల వినతి పత్రం

కాకుమాను, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కొండపాటూరు, గార్లపాడు, కొమ్మూరు, కాకుమాను గ్రామాల్లో సీపీఎం నాయకులు గురువారం పర్యటించి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు మాట్లాడుతూ మండలంలో మురుగు సమస్య, తాగునీటి సమస్య, వాడుక చెరువుల్లో బ్లీచింగ్ పౌడర్, సున్నం చెరువుల్లో వేయాలని డిమాండ్ చేశారు. రహదారులు మరమ్మతులు, పొగాకు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకు కొనుగోలు చేయాలన్నారు. కాకుమాను పీహెచ్‌సీ ఎదుట ఉన్న ఎస్టీ కుటుంబాలకు ఆధార్, రేషన్ కార్డులతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలు, నాయకుల మనోభావాలు దెబ్బతీయొద్దు

● రావిపాడు టీడీపీ నేతలు హితవు

పెదనందిపాడు, సెప్టెంబరు18(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలు, నాయకుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రజాప్రతినిధులు వ్యవహరించొద్దని రావిపాడు టీడీపీ నేతలు పేర్కొన్నారు. గ్రామంలోని కొంతమంది వైసీపీ సానుభూతిపరులను తెలుగుదేశం పార్టీ నిబంధనలకు విరుద్ధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించడంపై రావిపాడు గ్రామ టీడీపీ నేతలు వ్యతిరేకిస్తూ గురువారం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను పార్టీలో చేర్చుకోవాలంటే టీడీపీ కేంద్ర కార్యాలయ అనుమతితో పాటు స్థానిక నేతలను సంప్రదించి పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ అధిష్ఠానం సూచించినప్పటికీ దీనికి విరుద్ధంగా కొందరు వైసీపీ సానుభూతిపరులను టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని, పార్టీలో చేరిన వైసీపీ నాయకులు గత ఎన్నికల సమయంలో టీడీపీ నాయకులపై దౌర్జన్యాలు చేయడంతో పాటు కేసులు సైతం తమపై నమోదు చేయించారన్నారు. అటువంటి వారిని పార్టీలోకి ఆహ్వానించడం వల్ల టీడీపీ కార్యకర్తలు, నాయకుల మనోభావాలు దెబ్బతీయడమేనని మండిపడ్డారు. దీనిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మినేని శేషగిరిరావు, మాజీ అధ్యక్షుడు పొన్నం నాగేశ్వరరావు, చుండూరు సుబ్బారావు, నాయకులు కే రామారావు, మహేష్, రామారావు, లక్ష్మీప్రసాద్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



దుగ్గిరాల మండలం పేరుకలపూడి గ్రామంలో రూ.11లక్షలతో మురుగు నీటి కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంతోకాలంగా మురుగు నీరు రోడ్లపైకి చేరి ఇబ్బందులు పడుతుండటంతో మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లామని, స్పందించి నిధులు మంజూరుకు సహకారం అందించిన మంత్రి లోకేశ్‌కు, ఎంపీటీసీ తాళ్ల అశోక్ యాదవ్, పలువురు టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. **(దుగ్గిరాల, ఆంధ్రజ్యోతి)**

సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలి

తాడేపల్లి, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరగబోయే సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని అందుకు అవసరమైన ఆర్థిక వనరులు, ఇతర సహాయ సహకారాలు మున్సిపల్ కార్మికులు అందించాలని తాడేపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బూరుగ వెంకటేశ్వర్లు అన్నారు. తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్లోని మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద గురువారం జరిగిన గ్రూపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఇప్పటివరకు ప్రభుత్వం కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు ఇవ్వకపోవ డం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ, నాని, సతీష్, కామాక్షి, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత శాతం పెరిగితే సమాజం బలపడుతుంది

తుళ్లూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): నిరక్ష్యరాసులైన వయోజనులకు చదువు చెప్పే మంచి ఆలోచనను పెంపొందించుకోవాలని వయోజన విద్యా అసిస్టెంట్ డైరెక్టర్ ఆంజనేయులు అన్నారు. గురువారం తుళ్లూరులోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో దీనిపై చదువుకున్న డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ, స్వచ్ఛందంగా చదువులేని వారికి చదువు చెప్పి సమాజ అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. మండలంలో 3,230 మంది చదువు లేని వారిని గుర్తించామని, చదువుకున్న మహిళలు వారికి చదువు నేర్పితే కుటుంబ అభివృద్ధి జరుగుతుందన్నారు. కోఆర్డినేటర్ వెంకటేశ్వరావు చదువు లేక వెనకబడి పోకూడదన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చిన వరయ్య, సీసీలు విద్యావంతులైన డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి రంగంలో అవకాశాలు సృష్టించుకోవాలి

తాడికొండ(మోతడక), సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉపాధి రంగంలో అవకాశాలను సృష్టించుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ప్రిన్సిపాల్ కొల్లా నాగ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈటీఈ స్టూడెంట్స్ చాప్టర్, ఇసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అక్యూర్ టెక్నాలజీస్ సహకారంతో యాంటెన్నా డిజైన్, రేడియేషన్ ఎనాలసిస్ అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న వైర్‌లెస్ కమ్యూనికేషన్ రంగంలో సమర్థవంతమైన సిగ్నల్ ట్రాన్స్‌మిషన్, రిసెప్షన్ నిర్ధారించటంలో యాంటెన్నా రూప కల్పన, ఆప్టిమైజేషన్ కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. వర్క్‌షాప్‌లో హెచ్ఎఫ్ఎస్ఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా యాంటెన్నా రూపకల్పన, 3డీ ఎలక్ట్రో మేగ్నటిక్ స్టిములేషన్, రేడియేషన్ అనాలసిస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఆర్అండ్‌డీ డీన్ పీ.బాల మురళీకృష్ణ, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



